మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మా SREECHAKRA NewsTV ని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక : 192 | కర్నూలు | గురువారం 20- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## హైడ్రామా: గాజా ప్లాన్‌కు భద్రతా మండలి ఆమోదం



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు మండలి మద్దతు తెలిపింది.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు మండలి మద్దతు తెలిపింది. మొత్తం 20 అంశాలుగా రూపొందించిన మిగతా 2లో

## హసీనాకు మరణశిక్షతో మరోసారి భగ్గుమన్న బంగ్లాదేశ్.. తాజా అల్లర్లలో ఇద్దరు మృతి



పొరుగుదేశం బంగ్లాదేశ్ లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లా ప్రత్యేక ట్రిబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే.

పొరుగుదేశం బంగ్లాదేశ్ లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లా ప్రత్యేక ట్రిబ్యునల్ మరణశిక్ష విధిస్తూ మిగతా 2లో

### తిరుమల పరకామణిలో

## వంద కోట్లు దోచుకున్నారు

దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు: మంత్రి పార్థసారథి

టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి

ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ

వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు

నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు




వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరాకమణిలో వంద కోట్లు దోచుకున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది భక్తులు తిరుమల వెంకటేశ్వర స్వామి వారికి కానుకలను సమర్పిస్తారన్నారు. వాటిని ధార్మిక ప్రచారానికి, మిగతా 2లో

### ఉద్యోగాలకే మా ప్రాధాన్యం..

## రేడియేషన్ భయాలు లేవు

**గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు**

**బిహార్‌కు సీఎం చంద్రబాబు, లోకేశ్..**

**ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య**

**గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి**

**ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయి**

**సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది**

ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.

ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.

తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు.

ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది.

సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు.

ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు.



243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల మిగతా 2లో

## థ్యాంక్యూ సీఎం సర్



- నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ మరమ్మతుకు నిధులు కేటాయించి పనులను ప్రారంభించేందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు
- ప్రతీ ఏటా ఎర్రకాలువకు వస్తున్న వరద నీరు కారణంగా కాలువ గట్లు కోతకు గురవుతున్న నేపథ్యంలో వాటి పటిష్టత కోసం తాను చేపట్టిన చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యాయి అన్నారు.
- కేబినెట్ లో తన విజ్ఞప్తి మేరకు ఎర్రకాలువ గట్ల పటిష్టతకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు.

నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ మరమ్మతుకు నిధులు కేటాయించి మిగతా 2లో

## ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?




- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు.
- ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి నేతలు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక మాఫియాన్ని నడుపుతున్నారా?. రాష్ట్రంలో రాజకీయ రక్తపాతాన్ని పారిస్తున్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. మిగతా 2లో

### బాలకృష్ణ ఆదేశాలతోనే

## టీడీపీ గూండాల దాడి!

**మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ధ్వజం**

అప్రజాస్వామిక విధానాలతో టీడీపీ భూస్థాపితం

పాలనా వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించే యత్నం

టీడీపీ కూటమి సర్కారు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, చంద్రబాబు పాలనా వైఫల్యాలతో ఈ ప్రభుత్వం అతి త్వరలోనే కుప్పకూలడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.



టీడీపీ కూటమి సర్కారు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, చంద్రబాబు పాలనా వైఫల్యాలతో మిగతా 2లో

### ప్రస్తుతం 95 శాతం వరకు ప్రాంతాల్లో

## సిమెంట్ రోడ్లు నిర్మించాం

**మచిలీపట్నం అభివృద్ధిలో వెనుకబడకూడదు**

దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడకుండా చూసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.



దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడకుండా మిగతా 2లో

### ధాన్యం కొనుగోళ్లలో

## కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది



- ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు.
- కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకంపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి పరిశీలించారు. మిగతా 2లో

### 21న జాతీయ రహదారుల దిగ్బంధం..

## భారీగా తరలిరావాలి

**బీఆర్ఎస్ హయాంలోనే రైతు రాజులా బ్రతికాడు**

**రైతులు అధైర్య పడొద్దు.. మీకు మేమున్నాం**

**పత్తి రైతుల సమస్యలు పరిష్కరించరా..?**

బీఆర్ఎస్ హయాంలోనే రైతు రాజులా బ్రతికాడని, రైతన్నలకు ఎలాంటి కష్టం లేకుండా చూసుకున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించిన కేటీఆర్.. అనంతరం బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంటల కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

రైతులకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.


బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతీ ధాన్యం గింజను కొన్నామన్నారు

ఇప్పుడున్న ప్రభుత్వంలో రైతును పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు.

పంట కొనే దిక్కులేక, పట్టించుకునేనాథుడు లేక రైతాంగం సంక్షోభంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస మద్దతు ధర అందక దగా పడిన రైతులకు భరోసా ఇవ్వాలనే బీఆర్ఎస్ పోరాబాటకు సిద్ధమైందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను అందరికీ తెలిసేలా చేస్తామన్నారు.



రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు.

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని టోల్ ప్లాజా వద్ద మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

### ఉపఎన్నికతో ఒక పార్టీ

## నాలుగు ముక్కలైంది



- రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కాంగ్రెస్ పాలనేనన్న కోమటిరెడ్డి
- మరో పార్టీ డిపాజిట్ కోల్పోయి అడ్రస్ లేకుండా పోయిందన్న మంత్రి
- మిర్యాలగూడలో రూ.74 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన మిగతా 2లో

## హైడ్రామా: గాజా ప్లాన్‌కు భద్రతా మండలి ఆమోదం

ఈ ప్రణాళికలో అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఉన్నాయి.స్థానిక కాలమానం ప్రకారం.. సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యూకే, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు మద్దతు తెలిపాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా తటస్థంగా నిలిచాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం. అంతేకాదు.. అంతర్జాతీయ స్థిరీకరణ బలగాలు.. అంటే ఐక్యరాజ్యసమితి లేదంటే అంతర్జాతీయ సమాజం ఆధ్వర్యంలో ఏర్పడే బలగాలు మోహరిస్తారు. గాజాలో శాంతి స్థాపన, భద్రత కల్పన, యుద్ధ విరామం అమలు, పునర్నిర్మాణానికి ఈ బలగాల సహకారం అందించనున్నాయి.

**హమాస్ ఖండన**

అయితే.. ఈ తీర్మానాన్ని హమాస్ ఖండించింది. ఇది గాజా ప్రజల స్వతంత్రతను హరించడమేనని అంటోంది. పాలస్తీనా ప్రజల హక్కులను ఈ ప్రణాళిక విస్మరించిందని, గాజాపై అంతర్జాతీయ పాలనను రుద్దే ప్రయత్నమని ఆరోపించింది. "ఈ తీర్మానం పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, స్వయంపాలన హక్కులను గౌరవించడంలేదు. ఇక్కడి ప్రజల రాజకీయ ఆకాంక్షలను పక్కన పెట్టి తాత్కాలిక పాలనా సంస్థ పేరిట ఇతర దేశాల నిర్ణయాలను రుద్దే ప్రయత్నంగా కనిపిస్తోంది. గాజా భవిష్యత్తును గాజా ప్రజలే నిర్ణయించాలి. విదేశీ బలగాలు, పాలనా సంస్థలు తమ అభిప్రాయాలను రుద్దకూడదు" అని ఒక ప్రకటనలో అభిప్రాయపడింది.

## హసీనాకు మరణశిక్షతో మరోసారి భగ్గుమన్న బంగ్లాదేశ్.. తాజా అల్లర్లలో ఇద్దరు మృతి

సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో బంగ్లాలో అల్లర్లు చెలరేగాయి. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా హసీనా మద్దతుదారులు, అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. వారి ఆందోళనలతో బంగ్లాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ అవామీలీగ్ పార్టీ రెండు రోజులపాటూ దేశవ్యాప్తంగా బంద్ ప్రకటించింది. దీంతో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢాకా సహా ఇతర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు నిరసనకారులు ఢాకాలోని అనేక రహదారులను దిగ్బంధించారు. అప్రమత్తమైన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. సౌండ్ గ్రెనేడ్‌లను, టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. తాజా అల్లర్లలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.కాగా, మానవత్వానికి వ్యతిరేకంగా క్రూర నేరాలకు పాల్పడ్డారనే కారణంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తున్నట్లు ఆ దేశ ప్రత్యేక ట్రిబ్యునల్ సోమవారం తీర్పు ప్రకటించింది. షేక్ హసీనా పరోక్షంలో విచారణ జరిపిన ట్రిబ్యునల్ హసీనా ప్రభుత్వంలో హోం మంత్రిగా పనిచేసిన సదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా ఉరిశిక్ష విధించింది. కమల్ కూడా బంగ్లా నుంచి పరారై భారత్‌లో తలదాచుకుంటున్నారు. పెద్ద ఎత్తున ఎగసిన నిరసనలకు వెరచి గత ఏడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్ నుంచి పారిపోయిన హసీనా అప్పటి నుంచి భారత్‌లో నివసిస్తున్నారు. హసీనాను పరారీలో ఉన్న నేరస్థురాలిగా బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం గతంలో ప్రకటించింది.

## థ్యాంక్యూ సీఎం సర్

పనులను ప్రారంభించేందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.ప్రతీ ఏటా ఎర్రకాలువకు వస్తున్న వరద నీరు కారణంగా కాలువ గట్లు కోతకు గురవుతున్న నేపథ్యంలో వాటి పటిష్టత కోసం తాను చేపట్టిన చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యాయి అన్నారు. కేబినెట్ లో తన విజ్ఞప్తి మేరకు ఎర్రకాలువ గట్ల పటిష్టతకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. రూ. 1.8 కోట్ల ఎఫ్డీఆర్ నిధులతో ఎర్రకాలువ మరమ్మతులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.కేబినెట్ కు విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నిడదవోలు మండలం సింగవరం వద్ద ఎర్రకాలువపై 2 షటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారని పేర్కొన్నారు. షెటర్ల ఏర్పాటు ద్వారా భారీ వర్షాలు, వరదల వల్ల ముంపుకు గురవుతున్న దాదాపు 5000 ఎకరాలకు ఇక ఎలాంటి ఢోకా లేదని మంత్రి తెలిపారు. నిడదవోలు మండలంలోని సింగవరం, కంసాలిపాలెంలో బ్రీచ్ క్లోజింగ్, గేట్లు ఏర్పాటు చేయడం వల్ల పంట పొలాల్లోకి నీరు వెళ్లకుండా ఉంటుందన్నారు. ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో వాటిని కూడా పూడ్చివేయడం వల్ల వచ్చే సీజన్ నుంచి ముంపు సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి నేతలు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక మాఫియాన్ని నడుపుతున్నారా?. రాష్ట్రంలో రాజకీయ రక్తపాతాన్ని పారిస్తున్నారు. రెడ్‌బుక్ పేరుతో తీవ్రమైన దారుణాలకు పాల్పడుతున్నారు. ఏపీలో కేవలం కక్ష సాధింపు రాజకీయాలు నడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు."హనీట్రాప్ చేసిన ఒక జూనియర్ ఆర్టిస్ట్ ఫిర్యాదుతో పీఎస్ఆర్ ఆంజనేయుల్ని జైల్లో పెట్టారు. అక్రమాలు బయట పెట్టిన ఐపీఎస్ అధికారి సంజయ్ ఇప్పటికీ జైల్లోనే ఉన్నారు. రెడ్‌బుక్ వైఎస్సార్‌సీపీ నేతలపైనే కాదు.. అధికారులపై కూడా ప్రయోగించి వేధిస్తున్నారు" అని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. "కూటమి నేతలు.. భారీగా భూ దోపిడీ, ఇసుక, మైనింగ్ స్కాంలు చేస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. ఏపీలో ఉంది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు.. ట్రబుల్ ఇంజిన్ సర్కార్. కూటమి పాలనలో రాష్ట్రంలో అన్ని అక్రమ వ్యాపారాలు జరుగుతున్నాయి. కూటమి నేతలు ప్రైవేటీకరణ పేరుతో దోపిడీ చేస్తున్నారు. కూటమి నేతల దోపిడీని వైఎస్సార్‌సీపీ బయటపెడుతోంది. కూటమి నేతలు టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌ను మానసికంగా వేధించారు. సతీష్ మరణానికి కూటమి ప్రభుత్వమే కారణం. సతీష్ మృతిపై ఎల్లో మీడియా కట్టుకథలు చెబుతోంది.ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే, పోస్టుమార్టం జరగక ముందే హత్య అని టీడీపీ నేతలు ఎలా చెప్పారు?. గొడ్డలి వేటు గాయాలతోనే సతీష్ రైలు ఎక్కాడా?. రక్తపు మరకలు ఎవరూ చూడలేదా?. హత్య జరుగుతుంటే జనం ఎవరూ చూడలేదా?. కట్టుకథలను టీడీపీ నేతలు ఎందుకు ప్రచారం చేస్తున్నారు?. సతీష్ వీపు మీద గొడ్డలి వేటు ఉన్నట్టు ఎల్లో మీడియా ఎలా ప్రచారం చేసింది?" అంటూ చంద్రశేఖర్ దుయ్యబట్టారు. ఇది ట్రబుల్ ఇంజిన్ ప్రభుత్వం బిహార్ కంటే దారుణంగా లోకేష్ రెడ్ బుక్‌కోసిన అభివృద్ధి ఏమీ లేకపోయినా చంద్రబాబు ప్రభుత్వం ప్రచారం మాత్రం చేసుకుంటుంది. జగన్ తెచ్చిన ప్రాజెక్టులకు టీడీపీ స్టిక్కర్లు వేస్తున్నారు. గోమాంసం విచ్చలవిడిగా ఎగుమతి అవుతుంటే పవన్ కళ్యాణ్ మాట్లాడారు. మహిళలపై జనసేన నేతలే అఘాయిత్యాలకు పాల్పడుతుంటే పవన్ చోద్యం చూస్తున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులను చంద్రబాబు దారుణంగా అవమానించారు. ప్రజల సొమ్ముతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్‌లలో తిరుగుతూ విలాసాలు చేస్తున్నారు. ప్రయివేటు వ్యక్తుల భూములను హెలికాప్టర్ నుండి చిత్రీకరించే పవన్‌కి కరకట్ట మీద ఉన్న చంద్రబాబు ఆక్రమణ ఇల్లు కనపడలేదా?" అంటూ చంద్రశేఖర్ నిలదీశారు.

## ఉపఎన్నికతో ఒక పార్టీ నాలుగు ముక్కలైంది

రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ప్రజల మద్దతు తమకే ఉందని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో ఒక పార్టీ నాలుగు ముక్కలైందని, మరో పార్టీ డిపాజిట్ కోల్పోయి ప్రజల్లో కనపడకుండా పోయిందని ఆయన పరోక్షంగా బీఆర్ఎస్, బీజేపీలను ఉద్దేశించి విమర్శించారు. ఒకే కుటుంబంలోని తండ్రి, కుమార్తె, కుమారుడు, అల్లుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రూ.74 కోట్లతో నిర్మించనున్న అవంతిపురం-శెట్టిపాలెం నాలుగు లైన్ల రహదారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోమటిరెడ్డి మాట్లాడారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.60 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రూ.10,410 కోట్లతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించే పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తల అవిశ్రాంత కృషితోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఇదే కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకంపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ దళారుల బెడదను నివారించి, మద్దతు ధర అందించడం కోసం నాడు కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు.ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా రైతులు ఇబ్బంది పడకుండా పకడ్బందీగా కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల ఇబ్బందితో రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకోవడానికి మొగ్గు చూపుతున్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వ కొనుగోళు కేంద్రంలో ధాన్యం తూకం వేసే సమయంలోనే తరుగు పేరుతో బస్తాకు అదనంగా రెండున్నర కిలోలు తూకం వేస్తుందన్నారు. మిల్లులకు తరలించిన తర్వాత వెయిట్ లాస్ పేరుతో వారికి పది బస్తాల వరకు కట్ చేసి రైతులను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు.243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేశ్ ఎన్డీఏ కూటమి తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో ఆయన రాష్ట్రంలో పర్యటించి, పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా, తన పర్యటనలో భాగంగా పలువురు బీహార్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై చర్చలు జరిపారు.ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని వచ్చిన ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాట్నా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. 20వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో వారు పాల్గొని నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేయనున్నారు.BRAOU ను ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఒప్పందంతో బోధన, అభ్యాసం, పరిశోధనా రంగాల్లో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టేందుకు iDEA అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేయనుంది. టెక్నాలజీ ఆధారిత నాణ్యమైన విద్యను అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని BRAOU ప్రతినిధులు తెలిపారు.

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం.. భారీగా తరలిరావాలి

మాజీ మంత్రి కేటీఆర్‌కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.బీఆర్ఎస్ హయాంలోనే రైతు రాజులా బ్రతికాదని, రైతన్నలకు ఎలాంటి కష్టం లేకుండా చూసుకున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించిన కేటీఆర్.. అనంతరం బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతీ ధాన్యం గింజను కొన్నామన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో రైతును పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు. పంట కొనే దిక్కులేక, పట్టించుకునేనాథుడు లేక రైతాంగం సంక్షోభంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర అందక దగా పడిన రైతులకు భరోసా ఇవ్వాలనే బీఆర్ఎస్ పోరాబాటకు సిద్ధమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను అందరికీ తెలిసేలా చేస్తామన్నారు.ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని టోల్ ప్లాజా వద్ద మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యేతో కలిసి నేరడిగొండలోని జిన్నింగ్ మిల్లులోని సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులు ఎవరూ అధైర్య పడకండి మీకు అండగా కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది. మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.రైతుల సమస్యలు పరిష్కారం చేస్తాం అని అన్నారు. కేసీఆర్ హయాంలో ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలం అయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలులో ప్రైవేటు వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు అయినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు కేటీఆర్.ఈ నెల 21వ తేదీన ఆదిలాబాద్‌లో జరిగే అఖిలపక్షం ఆందోళనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. పత్తిని పరోక్షంగా ప్రైవేటుకు అమ్మేలా అధికారులు చేస్తున్నారని.. దీని వల్ల అన్నదాతలు క్వింటాకు రూ. 1500 నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫింగర్ ప్రింట్ విధానంతో రైతన్నలని ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తాము వస్తున్నామని తెలిసి ఫింగర్ ప్రింట్ విధానం ఆపేశారని విమర్శించారు. తాము అడిగితే ఎకరాకు 10క్వింటాళ్ల పత్తి కొంటామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు కేటీఆర్.రాష్ట్ర వ్యవసాయ మంత్రికి రైతన్నలపై ప్రేమ ఉంటే నిన్న(సోమవారం) జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో స్పష్టమైన హామీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేలు ప్రకటించాలని సవాల్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఇక్కడి బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నాణ్యమైన పత్తి తెలంగాణలో పండుతుంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశాల నుంచి దిగుమతికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ ఉండే బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు అన్నదాతల కోసం ఏం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు కేటీఆర్.ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు.

# బాలకృష్ణ ఆదేశాలతోనే టీడీపీ గూండాల దాడి!

ఈ ప్రభుత్వం అతి త్వరలోనే కుప్పకూలడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. హిందూపురంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి అత్యంత హేయమని మండిపడ్డారు. దాడిని నిలువరించాల్సిన పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారని, పైగా తమ పార్టీ కార్యకర్తలపై ఎస్సీ అట్రాసిటీ కేసు బనాయించారని ఆక్షేపించారు. హిందూపురం బయలుదేరిన తమ పార్టీ నాయకులను ఆదివారం ఎక్కడికక్కడ అడ్డుకోవటాన్ని ఖండించారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

దాడి వెనుక బాలకృష్ణ ప్రోద్బలం

'ప్రశాంతత కోరుకునే హిందూపురంలో జరిగిన ఘటన చూసి ప్రజలు టీడీపీని, ఎమ్మెల్యే బాలకృష్ణను అసహ్యించుకుంటున్నారు. రాజకీయ విముర్శ చేసినందుకు పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం హేయం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు సహించరానివి. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గంలో అడుగు పెట్టిన రోజే ఈ ఘటన జరగటాన్ని బట్టి దాడి వెనుక ఆయన ప్రోద్బలం ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయి. బాలకృష్ణ ఆదేశాలతోనే టీడీపీ గూండాలు దాడి చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

బాధితులపైనే అక్రమ కేసులా?

దాడి సమయంలో అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకపోగా, అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించడం సిగ్గుచేటు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగుతూ భయోత్పాతం సృష్టిస్తున్నారు. హిందూపురం వెళ్తున్న అనంతపురం, సత్యసాయి జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను అడ్డుకుని వెనక్కి పంపారు. మాజీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టులు చేశారంటే వైఎస్సార్ సీపీని చూసి ఈ ప్రభుత్వం ఎంత భయపడుతోందో తెలుస్తోంది.

సతీష్ మృతిపై తప్పుడు ప్రచారం

'టీటీడీ పూర్వ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతిపై ప్రాథమిక దర్యాప్తు పూర్తి కాకుండానే, చివరకు పోస్టుమార్టం నిర్వహించకముందే వైఎస్సార్‌సీపీని నిందిస్తూ ఎల్లో మీడియా, టీడీపీ అనుకూల సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీపై నిందలు మోపి రాజకీయంగా బురద జల్లడమే లక్ష్యంగా హత్య అంటూ కట్టుకథ ప్రచారం చేశారు' అని విశ్వేశ్వరరెడ్డి మండిపడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సోమవారం ఢిల్లీలో ఆరో రామ్‌నాథ్ గోయంకా స్మారకోపన్యాస కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. " రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న వామపక్ష పార్టీనా, మితవాద పార్టీనా అనేది ముఖ్యంకాదు. అభివృద్ధి విధానాలతో ఏ పార్టీ అయితే ముందుకెళ్తుందో ఆ పార్టీలకు మాత్రమే భవిష్యత్తు ఉంటుందని బిహార్‌లో తాజా శాసనసభ ఎన్నికల ఫలితాలు రుజువుచేశాయి. ప్రాంతీయ పార్టీల సారథ్యంలో కేంద్రంలో లేదా రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వాల దృష్టి మొత్తం అభివృద్ధి మీదనే ఉండాలి. భారతదేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు పెద్దగానే ఉంటాయని బిహార్ ఎన్నికలు నిరూపించాయి. అధికారం చేపట్టి సదుద్దేశంతో సత్కార్యాలు చేసే రాజకీయ పక్షాల వెంటే ప్రజలు నడుస్తారు. మళ్లీ వాళ్లకే ఓటేస్తారు.

# ప్రస్తుతం 95 శాతం వరకు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాం

చూసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. 48వ డివిజన్లో డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 35వ డివిజన్ రాజుపేట కొత్త మసీదు సెంటర్లో మూడు కల్వర్టులు, రెండు డ్రైన్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 48వ డివిజన్ నిజాం పేట రంగా విగ్రహం పక్క రోడ్డులో కల్వర్టు మరియు హెచ్డీపీఈ పైపులైన్ పనులను ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపాలిటీని 2014-19 మధ్య కార్పొరేషన్‌గా మార్చామన్నారు. వడ్డె రంగారావు చొరవతో మచిలీపట్నంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారన్నారు. తర్వాత నడకుదిటి నరసింహారావు, బచ్చుల అర్జునుడు మచిలీపట్నంలో సిసి రోడ్లకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం 95 శాతం వరకు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నామన్నారు. నేను తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి వెంటనే నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణాలకు పెద్దపీట వేశానని చెప్పారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టానన్నారు. మంచినీటి ఇబ్బందులు పరిష్కరించడం లక్ష్యంగా 20 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టామన్నారు. 8 రిజర్వాయర్లు నిర్మించడంతోనే అన్ని ప్రాంతాల్లో తాగునీరు అందిస్తున్నాం అన్నారు. విద్యుత్ సమస్యలను కూడా శాశ్వతంగా పరిష్కరించబోతున్నామని ప్రకటించారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో పెట్టుబడిదారులకు భరోసా కల్పించామన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. వారి కష్టానికి ప్రజలంతా సహకరించడం ద్వారా మాత్రమే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం గారు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జనసేన నాయకులు వాసు, భాగ్యరాజు, మద్ది వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు.రేవంత్ రెడ్డి అరవై సార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేభాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

# తిరుమల పరాకమణిలో వంద కోట్లు దోచుకున్నారు

పేదల సంక్షేమానికి వినియోగిస్తారని మంత్రి అన్నారు. కానీ పరకామణిలో వంద కోట్ల రూపాయల విలువ చేసే విదేశీ కరెన్సీ ఒక వ్యక్తి దోచేశాడనే వార్త బాధాకరంగా ఉందన్నారు. దొంగతనం 29 ఏప్రిల్ 2023లో రాత్రి 11 గంటలకు జరిగిందన్నారు.దానిపై నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారని గుర్తు చేశారు. క్రైమ్ నెంబర్ 192023 సెక్షన్స్ 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. తిరుపతిలో దొంగతనం చేశారనే మాటనే ప్రజలు జీర్ణించుకోలేరన్నారు. వంద కోట్లు తినేసిన కేసును ఓ విజిలెన్స్ అధికారి రిజిస్టర్ చేస్తే.. దాన్ని ఏ విధంగా ఆనాటి ప్రభుత్వం హ్యాండిల్ చేసిందో.. ఏ విధంగా కేసుపై చర్యలు తీసుకుందో ఆలోచిస్తే అసలు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం చేసే పనేనా లేక దోపిడీ ముఠాలు చేసే పనా అనే అనుమానాలు కలుగుతాయన్నారు. టీడీపీ ప్రభుత్వం పరాకమణి చోరీ కేసు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందని వెల్లడించారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు.ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీకి అంగీకరించినట్లు విజిలెన్స్ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు.ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక పెద్ద కుట్ర ఉందని పార్థసారథి అన్నారు. సతీష్ సోదరుడు ఇది హత్యేనని చెబుతున్నా, పోలీసుల కంటే ముందే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యగా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

## సచివాలయాలు.. నోడల్ అధికారులదే బాధ్యత

వారంలో 10 సచివాలయాలను తనిఖీలు చేయాలి

నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, నవంబర్ 19 (శ్రీచక్ర):** నగరంలో ఉన్న 137 సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేలా పర్యవేక్షించాల్సిన పూర్తి బాధ్యత ఇటీవల నియమించిన నోడల్, సహాయ నోడల్ అధికారులదే అని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నూతన నోడల్, సహాయ నోడల్ అధికారులతో ఆయన మాట్లాడారు. నగర ప్రజలు సచివాలయాల్లో మెరుగైన ప్రభుత్వ సేవలు పొందేలా 15 మంది నోడల్ అధికారులు, వారికి సహాయంగా మరో 15 మందిని సహాయ నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రతి వారం కేటాయించిన సచివాలయాల్లో నోడల్, సహాయ నోడలు అధికారులు తనిఖీలు చేసి, నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం 14 రకాల సేవల ప్రక్రియ జరుగుతుందని, వాటిల్లో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా సంబంధిత నోడల్, సహాయ నోడల్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా వీరి నుండి ఎప్పటికప్పుడు నివేదికలకై సమన్వయం చేసుకుంటూ, ఉన్నతాధికారులకు అందజేసేందుకు ఒక్కొక్క విభాగం నుండి ఒక్కొక్కరు చొప్పున ప్రత్యేకంగా 7 మంది కార్యదర్శులను నియమించామన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఎంతో అవసరమని, బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించే వారిని ప్రోత్సహిస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

## జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కర్నూలు , నవంబర్ 19 (శ్రీచక్ర):** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ (ఎన్కార్డ్ ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల వద్ద హోర్డింగ్స్ కూడా ఏర్పాటు చేయించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని సచివాలయాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, 1972 టోల్ ఫ్రీ నెంబర%ౌ

## వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.వి.జీ.వి.కృష్ణ





**కర్నూలు , నవంబర్ 19 (శ్రీచక్ర):** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యమైన సమాజం సాధ్యమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ అన్నారు. బుధవారం నగరంలోని బీ.కాంప్య గర్ల్స్ హై స్కూల్లో 'డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశు భ్రతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కమిషనర్ ఆర్.వి.జీ.వి.కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం, వాటిని పద్ధతిగా వినియోగించడం సమాజ ఆరోగ్యానికి ఎంతో అవసరమని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరిశుభ్రతను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. భోజనానికి ముందు, తర్వాత, అలాగే మలవిసర్జన తర్వాత చేతులు కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్లో సేవలందిస్తున్న ఆయాలను శాలువా కప్పి సన్మానించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే సందేశంతో స్కూల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పుల్లన్న, హుసేన్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా టెన్నిస్ బాల్, క్రికెట్ పోటీలు,



**ఎమ్మిగనూరు, నవంబర్, 19( శ్రీ చక్ర ):-** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా నవంబర్ 28 నుంచి నిర్వహించనున్న అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫుట్బాల్, క్రికెట్ టోర్నమెంటులు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఫుట్బాల్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పద్మనాభ తీర్థుల మధ్యారాధన వేడుకలు




**మంత్రాలయం, నవంబర్ 19,(శ్రీచక్ర ) :** కర్నాటక రాష్ట్రం, నవ బృందావన గడ్డపై వెలిసిన శ్రీ పద్మనాభ తీర్థుల మధ్యారాధన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు , శ్రీపాదరాజ మఠం పీఠాధిపతులు సుజయనిధి తీర్థులు , బాలగారు మఠం పీఠాధిపతులు, అక్షోభ్యరామ ప్రియ తీర్థులు , జూనియర్ పీఠాధిపతులు ఆధ్వర్యంలో శ్రీ పద్మనాభ తీర్థుల బృందావనానికి పవిత్ర పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి , మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. బృందావనాన్నికి విశేష పుష్ప అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలు , ముద్ర ధారణ చేసి ఇచ్చి ఆశీర్వదించారు.

## బూదురు గ్రామంలో కోటి సంతకాల సేకరణ




**మంత్రాలయం , నవంబర్ 19,(శ్రీచక్ర) :** మంత్రాలయం మండల పరిధిలోని బూదురు గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు బూదూరు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం చేపట్టారు. అందులో భాగంగా వైస్సార్సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ







అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,72,757 రైతులకు రూ.181.51 కోట్లు లబ్ది

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నవంబర్ 19 (శ్రీచక్ర):** అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,72,757 రైతులకు రూ.181.51 కోట్లు లబ్ది కలిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు నియోజకవర్గం ఆర్. కొంతలపాడు లో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఉల్లి పంటకి మంచి ధర పలికిందని చెప్పి, రైతులు ఈసారి ఎక్కువ మోతాదులో ఉల్లి పంటను వేయడం జరిగిందన్నారు... ఉల్లి పంట వేసేటప్పుడు సైంటిఫిక్ గా టెస్ట్ చేసి ప్రూవ్ అయిన మంచి విత్తనాల్ని వాడాలన్నారు.. అటువంటి విత్తనాలు వాడకుండా లోకల్ గా పెంచే వెరైటీస్ విత్తనాలను వాడారని అంతే కాకుండా ఈ సంవత్సరం అకాల వర్షాలు రావడం వల్ల ఉల్లి పంట దెబ్బ తిందన్నారు... ఎత్తు మడులు వేసి అందులో ఉల్లి పంట నాటి ఉంటే వర్షం పడినా కూడా పంట నాశనం అయి ఉండేది కాదన్నారు.. మంగళవారం, బుధవారం రోజులలో వ్యవసాయ సంబంధిత అధికారులు, సిబ్బంది పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నారన్నారు. సంబంధిత కార్యక్రమాలలో ఉల్లి, మిరప, తదితర పంటలు ఎలా పెంచాలి?? దాని తాలూకా మెలకువలు ఏంటి?? ఏం టెక్నాలజీ వాడాలి?? విత్తనం నాటడం దగ్గర నుండి హార్వెస్ట్ చేసే వరకు కూడా ఎలా చేయాలనే విషయాలను చెప్తూ ఉన్నారన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలను పాటించాలన్నారు.. ఇక్కడ ఊర్లో ఎక్కువగా వరి, తర్వాత మొక్కజొన్న, పత్తి పంటలను పండిస్తూ ఉన్నారని, వీటన్నిటిలో ఏమి టెక్నాలజీ వాడాలి ?? ఎలాంటి విత్తనం వాడాలి ?? ఏం చేస్తే బాగుంటుందనే విషయాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదే విధంగా మిల్స్ అన్నిట్లో కూడా పత్తి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు.. ఇప్పటివరకు జిల్లాలో 11 మిల్స్ ఓపెన్ చేసామన్నారు.. ముఖ్యంగా పత్తి రైతులకి ఎటువంటి సమస్య వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందన్నారు.. రాష్ట్రంలో కర్నూల్ జిల్లాలోనే ఎక్కువ పత్తి పంట పండుతుందన్నారు.. స్లాట్ బుకింగ్ కి సంబంధించిన సమస్యను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.. వాటిని కూడా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు చెప్పారన్నారు.. సీసీఐ వారు కూడా కాటన్ మిల్స్ లో పత్తి తేమ శాతం 14 ఉన్నపటికీ కూడా రైతుల్ని వెనక్కి పంపించకుండా తీసుకుంటున్నారన్నారు.. రైతులకి చిన్న సమస్య వచ్చినా ఏ పంటలలో ఏ సమస్య వచ్చినా కూడా ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటుందన్నారు.. మిల్స్ అన్ని ఓపెన్ చేస్తే బాగుంటుందని నంద్యాలలో కూడా రెండు, మూడు మిల్స్ లను ఓపెన్ చేసి ట్యాగ్ చేయమని రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు .. పచ్చి మిర్చి పంటలో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తున్నాము అన్నారు.. రైతులు పండిస్తున్న అని పంటలకి మార్కెటింగ్ చేసే విధంగా ట్రేడర్ లతో సమావేశం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు..మొక్కజొన్న కి సంబంధించిన ప్రొక్యూర్మెంట్ సెంటర్స్ కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.. ఇక్కడ నీరు పుష్కలంగా ఉందని వ్యవసాయం చేసే రైతులు అందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులను కోరారు.. రసాయన పురుగుమందులు, రసాయన ఎరువులు వాడడం ద్వారా జబ్బులు కూడా ఎక్కువ వస్తున్నాయన్నారు.. కాబట్టి రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్తే బాగుంటుందని కలెక్టర్ రైతులను కోరారు.. 1800 మంది పైగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని వారందరితో మాట్లాడం జరిగిందన్నారు.. 4 వేల రూపాయలు పెట్టుబడి పెడితే 60 వేలు లాభం వచ్చిందన్నారు.. ఇంకొన్ని పంటల్లో 10 వేల రూపాయలు పెట్టుబడి పెడితే 70 వేల రూపాయలు లాభం వచ్చిందన్నారు.. అదే విధంగా ఒకటే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేయాలని కలెక్టర్ రైతులను కోరారు.. ఆయిల్ ఫామ్ సాగుకి సంబంధించి మొక్కలు అన్ని ఫ్రీగా ఇస్తారన్నారు.. హెక్టార్ కి 5 వేల రూపాయలు పండించడానికి అలాగే దాంట్లో అంతర్ పంటలు పండించడానికి కూడా ఇంకొక 5 వేల రూపాయలు ఇస్తున్నారన్నారు.. సంబంధిత పంటకు నీరు ఎక్కువగా ఉండాలని ఇక్కడ నీటి లభ్యత ఎక్కువగా ఉందని రైతులందరూ ఆయిల్ ఫామ్ పెంచాలని కోరారు.. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 రెండవ విడత కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు కడప జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారన్నారు. రాష్ట్రంలో 46 లక్షల 85 వేల 838 మంది రైతులకి ఈరోజు 3 వేల 135 కోట్ల రూపాయలను ట్రాన్స్పరెన్సీ ద్వారా వారి ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టినటువంటి సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి ఒక్కటిని అమలు చేస్తూ తన యొక్క మాట నిలబెట్టుకున్నారన్నారు. అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, దీపం - 2 పథకం, మెగా డీఎస్సీ ఇలా ప్రతి ఒక్క పథకం చెప్పింది చెప్పినట్లుగా అమలు చేశారన్నారు.. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు, మన రాష్ట్ర ప్రభుత్వం 5 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.. అభివృద్ధి పరంగా, సంక్షేమ పరంగా మన రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ముందుకు తీసుకొని వెళు తున్నారన్నారు.. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది కి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందచేశారు... కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, గ్రామ సర్పంచ్ మహానంది, బి.తాండ్రపాడు సర్పంచ్ జయన్న, తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ బ్లడ్ అండ్ ఐ బ్యాంకును సందర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు , నవంబర్ 19 (శ్రీచక్ర):** కర్నూల్ నగరంలోని రెడ్ క్రాస్ సంస్థ రక్తనిధి కేంద్రాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఈరోజు సందర్శించారు. రెడ్ క్రాస్ కార్యాలయ ఆవరణంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటికే కర్నూలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తలసేమియా వ్యాధి భారీన పడినవారు దాదాపు 1000 మందికి పైగా ఉన్నారు. వీరందరికీ ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్లడ్ టెస్ట్ లు అలాగే రక్తమార్పిడి చేయవలసి ఉంటుంది. తలసేమియా వ్యాధికి గురైన వారు అత్యధికలు పేద, మధ్యతరగతి వర్గాల వారే. దీనితో వారు సరైన వైద్య సౌకర్యాలు లేక, సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. వీరికోసమై జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వారి కొరకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఒక భవనాన్ని నిర్మించాలని తలచింది. అందుకు మాజీ రాజ్యసభ సభ్యులు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగానే ఈరోజు రెడ్ క్రాస్ సంస్థ బ్లడ్ బ్యాంకు ఆవరణంలోనే తలసేమియా వ్యాధి బాధితులకు భవనాన్ని ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని ఆ ప్రాంతాన్ని ఈరోజు పరిశీలించారు. ఈ భవనం ఏర్పాటు అయితే తల సేమియా వ్యాధి బారిన పడినవారు వారికి అవసరమైన రక్తం పొందడంతో పాటు, మిగిలిన అన్ని రకాల పరీక్షలను కూడా ఇక్కడే పొందే అవకాశం ఉంటుందని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో గర్భిణీ స్త్రీలకు కూడా హెచ్ఐవి తరహాలో తలసేమియా పరీక్షలు నిర్వహించి పుట్టబోయే బిడ్డలకు ఈ వ్యాధి భారీన పడకుండా కాపాడేందుకు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థకు మొదటి నుంచి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని, అలాగే ముందు ముందు కూడా కొనసాగిస్తానని చెప్పారని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె వి సుబ్బారెడ్డి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బాబురాజ్, దాశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం







జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, నవంబర్ 19 (శ్రీచక్ర):** కార్తీక మాసం పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది అందరితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచి జరుగుతుందని, అందరూ ప్రతి సంవత్సరం ఈ విధంగా కుటుంబసభ్యులతో కలిసి ఇటువంటి కార్యక్రమాలను జరుపుకొని సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి . హుస్సేన్ పీరా , డిఐజి కార్యాలయం మేనేజర్ రత్నప్రకాష్, కర్నూలు డిపిఓ ఎఓ విజయలక్ష్మీ, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ ఎఓ దేవి, సూపరింటెండ్ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వి.ఎస్.ఎం కాలేజీ ప్రాంగణంలో విద్యార్థులుచే సంతకాలు.







**రామచంద్రపురం,నవంబర్ 19( శ్రీచక్ర)** వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతృత్వంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం రామచంద్రపురం విఎస్ఎం కాలేజీ ప్రాంగణంలో వైయస్సార్ సిపి శ్రేణులు విద్యార్థులుచే సంతకాలు సేకరించారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన ,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని, విద్యార్థులు , కార్యకర్తలతో కలిసి సంతకాలు సేకరించారు. అలాగే రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వం వైఖరి గురించి ఈసందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం ఎంపీపీ అంబటి భవాని, మున్సిపల్ చైర్పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి,కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, గాదం శెట్టి శ్రీధర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గొల్లపల్లి నవీన్,ఆలమూరు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఈదర తేజ, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారుబాబు, జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వెన్నేటి సుందర్ రామ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి,కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్






**కర్నూలు, నవంబర్ 19 (శ్రీచక్ర):** రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ లను నెల లోపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, నేషనల్ హై వే కర్నూలు, అనంతపురం, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు. అలాగే పోలీస్ శాఖ ప్రతిపాదించిన విధంగా ఆర్ అండ్ బి, నేషనల్ హై వేస్ కు సంబంధించిన రోడ్లలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, 147 ఇల్యూమినేషన్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లలో బ్లైండ్ కర్వ్ లు ఉన్న చోట రెండు మూడు నెలలకు ఓసారి బుష్ క్లియరెన్స్ చేయాలని, అలాగే ఎండిపోయిన చెట్లను తొలగించాలని కలెక్టర్ ఎస్ ఈ లను ఆదేశించారు.. జాతీయ రహదారుల లో మీడియన్స్ నిర్వహణ సరిగ్గా లేదని, సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను డిసెంబర్ 10 వ తేది లోపు పూర్తి చేసి హ్యాండోవర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను రివైజ్ చేసి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆటోల్లో వెనుక వైపు ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ అంశంపై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కలెక్టర్ డి టి సి ని ఆదేశించారు.. ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే నగరం లో జరుగుతున్న ఇతర సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ కాంప్లెక్స్ వరకు రోడ్ విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మోటర్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా యాక్సిడెంట్ జరిగిన బాధితులకు ఏడు రోజులలోపు రూ. 1.5 లక్షల వరకు క్యాష్ లెస్ మెడికల్ ట్రీట్మెంట్ ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ పథకం ద్వారా బాధితులకు సహాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ట్రాన్స్పోర్ట్ డిటిసిని ఆదేశించారు. రహ- వీర్ పథకం కింద మోటర్ వెహికల్ ప్రమాదానికి గురైన బాధితులను గోల్డెన్ అవర్ లో ఏం వచ్చింది మెడికల్ కేర్ అందించి కాపాడిన వారికి గుడ్ సమరిటన్ గా అభినందిస్తూ రూ. 25 వేల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పిస్తా హౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులు వెంటనే చేయాలని హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు..చ చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదం జరిగిన చోట పగులగొట్టిన డివైడర్ ను వెంటనే నిర్మించాలని నేషనల్ హై వేస్ అధికారులను ఆదేశించారు..ఓర్వకల్లు రోడ్ లో రెండు కి.మీ యూ టర్న్ ఉన్నందున, ఎంత చెప్పినా ఆపోజిట్ లో వాహనాలు వస్తున్నాయని, ఆ అంశం మీద తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిసి శాంత కుమారి, నేషనల్ హై వే ప్రాజెక్ట్ డైరెక్టర్ లు, పంచాయతీ రాజ్ ఎస్ ఈ వేణుగోపాల్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో షాపింగ్ కాంప్లెక్స్ కు భూమి పూజ





**ఎమ్మిగనూరు, నవంబర్, 19 (శ్రీ చక్ర):-** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని రూ. 25 కోట్లతో నిర్మించనున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి సంప్రదాయబద్ధంగా భూమి పూజ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ రాకతో వ్యవసాయ మార్కెట్ యార్డు జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేడుక ఏదైనా కొంత మేర సేవ కూడా చేయాలి.

## డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు





**రామచంద్రపురం,నవంబర్ 19( శ్రీచక్ర)** వేడుక ఏదైనా కొంతమేర సేవకుడా చేయాలని కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక పరివర్తన హోమ్ లో జరిగిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు . ఈమేరకు సభ్యులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మరొక హెల్త్ అవేర్ సభ్యురాలు బాల త్రిపుర సుందరి కుమార్తె సాయి జయ మాధురి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి చిన్నారు ల మధ్య ఆనందంగా చిరంజీవి సాయి జయ మాధురి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి చిన్నారుల మధ్య ఆనంద%శీ%తోజరుపుకోవటమ్ పిల్లలు ఆనంద పడ్డారు.ఈసందర్భంగా 60 జతలు బట్టలు,బిస్కెట్స్ స్వీట్స్ పంపిణీ చేశారు కార్యక్రమంలో బాల త్రిపుర సుందరి రామ దేవు దుర్గాప్రసాద్ లక్ష్మి దీపు, వీరబాబు మల్లుల పరివర్తన హోం నిర్వాహకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంస్కారం సంప్రదాయం,సంస్కృతి వంటి అలవాట్లను తప్పక చేసుకుని ముందుకు వెళ్లాలని డాక్టర్ చప్పిడి సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలి,





**ఎమ్మిగనూరు, నవంబర్, 19 (శ్రీ చక్ర):-** రాష్ట్రంలోని రానున్న రోజుల్లో స్థానిక సంస్థలు, మునిసిపల్ ఎన్నికలు కానీ ఏ ఎన్నికలు వచ్చినా కూటమి నాయకులందరూ కలిసి తిరుగులేని విజయం సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామ వైసీపీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ ఎంపిటిసి బందే నవాజ్ వారి అనుచరులు 60 కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వారిని సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును చూసి పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కూడా చేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం వల్లే రాష్ట్ర ప్రజలు వైసిపికి 11 సీట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.గంజహళ్లి బడేసాబ్ తాత దర్గాకు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని అక్కడ సాగు, తాగునీరు వసతిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న చెరువుకు నీళ్లు తెప్పిస్తానని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి గ్రామాల్లో ఎటువంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేల శిబిరం పై పోలీసుల దాడి



**జీలుగుమిల్లి నవంబర్ 19 (శ్రీ చక్ర )** మండలం లోని ములగలంపల్లి గ్రామ శివారు లో బుధవారం కోడి పందేల శిబిరం పై దాడి చేసి 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వి.క్రాంతి కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని ములగలంపల్లి గ్రామ శివారు లో కోడి పందేలు ఆడుతున్నారని సమాచారం మేరకు దాడి చేయగా 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 10020/- నగదు, రెండు కోళ్లు,రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు.8 మంది ని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ దాడి లో స్టేషన్ సిబ్బంది మహేష్,సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

# వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహన.





**మార్కాపురం,నవంబర్ 19: శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణం లోని ఎస్సీ బీసీ కాలనీ పరిధిలో గల వెలుగు కార్యాలయం డ్వాక్రా బజార్ నందు ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు నెలవారి వివోఎల సమీక్ష సమావేశం ఏపీఎం డి. పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు స్త్రీనిధి డిజిఎం అల్లు.ఉమామహేశ్వరరావు హాజరై మండలంలో ఉన్న స్త్రీ నిధి ఎన్ పి ఎ రికవరీ 100% కంప్లీట్ చేయాలని అదేవిధంగా మహిళా సంఘ సభ్యులకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించడం జరిగినది.స్త్రీ నిధి ఎ జి ఎమ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామ సంఘాలలో స్త్రీ నిధి రుణాలు సంఘ సభ్యులందరికీ అందే విధంగా అవగాహన కల్పించి వారి ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు జీవనోపాదులు చేపట్టుకొనుటకు స్త్రీ నిధి నుండి ఆర్థిక రుణ సహాయాన్ని 11 శాతం వడ్డీకి అందించడం జరుగుతుందని తెలిపారు.మార్కాపురం క్లస్టర్ ప్రత్యేక అధికారిగా నియమించబడిన డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ నాన్ ఫామ్ దర్శనం.దానం మాట్లాడుతూ మండలంలో మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేసుకొనుటకు పిఎంఈజీపి మరియు పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా గ్రూపు సభ్యులైన మహిళలకు 35% సబ్సిడీతో 2 లక్షల నుండి 20 లక్షల వరకు రుణాలు పొంది యూనిట్లను ఏర్పాటు చేసుకొని తోటి మహిళలకు జీవనోపాధిని కల్పించి ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు ఈ స్కీములను ఉపయోగించుకోవాలని అన్ని గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఏపీఎం డి.పిచ్చయ్య మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్దేశించిన సంస్థాగత నిర్మాణం అంశాలపై బ్యాంకు లింకేజీ అంశాలపై హెచ్ది మరియు ఫైనాన్స్ మొదలగు అన్ని అంశాల పైన అందరూ వివోఏ లను మరియు సిబ్బందిని రివ్యూ చేయడం జరిగినది. తక్కువ ప్రోగ్రేస్ ఉన్న వివోఏ లను పని విధానములో మార్పు రాకపోతే ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.చక్కగా పనిచేస్తున్న వివోఏ లను అభినందించారు.. ఈ కార్యక్రమంలో సీసీలు వి నాగయ్య కె.రామ గోపాలరెడ్డి ఎస్ వెంకటేశ్వర్లు డి మనోకుమారి మండలంలోని వివోఏలు పాల్గొన్నారు..

# రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని జనసేన సభ్యత్వానికి రాజీనామా.



**రామచంద్రపురం,నవంబర్ 19( శ్రీచక్ర)** న్యాయవాది జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో కలపాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ తన జనసేన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజనసేన పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తూ గత సార్వత్రిక ఇన్నికలలో కూటమి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన నేను రామచంద్రపురం నియోజిక వర్గాన్నికి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష, అభీష్టం మేరకు కాకినాడ జిల్లాలో కుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈసందర్భంగా జనసేనపార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే త్వరలో వందలాదిమంది కార్యకర్తలతో జరుగనున్న ఉద్యమంలో కీలక పాత్ర పొంక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దొమ్మలపాటి రాజీనామా.



**రామచంద్రపురం,నవంబర్ 19( శ్రీచక్ర)** రామచంద్రపురం నియోజకవర్గాన్ని ప్రజాఅభీష్టం, కోరిక మేరకు కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం నాయకులు, రామచంద్రపురం నియోజకవర్గం న్యాయవిభాగం కార్యనిర్వక కార్యదర్శి దొమ్మలపాటి సత్యనారాయణ తమ పదవికి రాజీనామా ప్రకటించారు.దీంతో విషయాన్ని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

# స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వం మరువలేనిది

## ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు.



**మార్కాపురం,నవంబర్ 19: శ్రీ చక్ర:** మార్కాపురం స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు పాదార్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం న అట్టహాసంగా జరిగాయి.. ముందుగా ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర సముపార్జన కోసం ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటం అందరికీ ఆదర్శం అన్నారు..సీనియర్ నాయకురాలు సరోజిని మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన త్యాగాలు,వీరత్వం ప్రతి ఒక్క మహిళ అలవర్చుకొని ప్రస్తుత సమాజంలో ముందుకెళ్లాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు,జనరల్ సెక్రెటరీ సతీష్,శివప్రసాద్, నాగరాజు,సాయిబాబా,చక్రి తదితరులు పాల్గొన్నారు...

# జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో.

## నేడు కోట కు గుండె వ్యాధి నిపుణులు రాక.

**కోట నవంబర్ 19 (శ్రీచక్ర):** నెల్లూరు నుండి గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జయరాం గురువారం (నేడు)కోట కు వస్తున్నట్లు జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ కోట లోని ఎస్సీఆర్ నగర్లో ఉన్న స్థానిక జనతా క్లినిక్ ఆసుపత్రికి గురువారం ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జయరాం అందుబాటులో ఉంటారని తెలిపారు.గుండె వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ ను సంప్రదించి సూచనలు,సలహాలను తీసుకోవచ్చునన్నారు.అయితే 1500 రూపాయలతో ఈసీజీ, ఫాస్టింగ్ లిపిడ్ ప్రొఫైల్,ఆర్ బి ఎస్, బిపి,2డి ఎకో,కార్డియాలజీ కన్సల్టేషన్ లాంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని గుండె వ్యాధి సంబంధిత లక్షణాలున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గగన్‌యాత్రలో మరో ముందడుగు..! సీఈ20 క్రయోజనిక్ ఇంజిన్ కొత్త స్టార్ట్-అప్ టెస్ట్ విజయవంతం..!



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరుకుంది. గగన్‌యాన్ యాత్రలో మరో ముందడుగు వేసింది. నవంబర్ 7న మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఎల్‌వీఎం3 రాకెట్‌ను నడిపించే సీఈ20 క్రయోజెనిక్ ఇంజిన్‌ను కొత్త 'బూట్‌స్ట్రాప్ మోడ్'లో విజయవంతంగా స్టార్ట్ చేసింది. దాదాపు పది సెకన్ల పాటు ఈ పరీక్ష నిర్వహించినట్లు ఇస్రో తెలిపింది. ఈ ఇంజిన్ ఇప్పటికే 19 నుంచి 22 టన్నుల వరకూ థ్రస్ట్ స్థాయిలో ప్రయోగాల్లో పని చేసింది. తాజాగా బూట్‌స్ట్రాప్ స్టార్ట్ సాధించడం విశేషం. అదనంగా ఉండే స్టోర్డ్ గ్యాస్ సిస్టమ్ అవసరం లేకుండానే థ్రస్ట్ చాంబర్, గ్యాస్ జెనరేట్‌లో మల్టీ ఎలిమెంట్ ఇగ్నిటర్ ఉపయోగించి ఈ విధానం సాధించినట్లు చెప్పింది. ఈ కొత్త స్టార్ట్ అప్ టెక్నిక్ సహాయంతో ఇంజిన్‌లోని టర్బోపంపులు తానే వేగంగా పెంచుకుంటూ స్థిరస్థితికి చేరుతాయని.. దాంతో రాకెట్ బరువు తగ్గి, సామర్థ్యం పెరుగుతుందని తెలిపింది. ప్రయాణంలో ఇంజిన్‌ను మళ్లీ మళ్లీ ఆన్-ఆఫ్ చేసే సామర్థ్యం సైతం పెరుగుతుంది. బహుళ కక్ష్య ప్రయోగాలు, కాంప్లెక్స్ మిషన్ ప్రొఫైల్స్, ముఖ్యంగా మనుషుల్ని అంతరిక్షంలోకి పంపే ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం. గగన్‌యాన్ మిషన్‌కు ఈ టెక్నాలజీ మరింత వేగాన్ని ఇచ్చినట్లయ్యింది. ఈ ప్రయోగంతో భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడానికి చేస్తున్న ప్రయోగాలు మరింత విజయవంతమయ్యాయి. ఈ పరీక్షలో థ్రస్ట్ చాంబర్‌ను ఇగ్నిషన్ చేసిన తర్వాత, ట్యాంక్ హెడ్ కండిషన్స్‌లో గ్యాస్ జనరేటర్‌ను మండించి, స్టార్ట్-అప్ సిస్టమ్‌ను ఉపయోగించకుండా టర్బోపంప్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత, ఇంజిన్ బూట్-స్ట్రాప్ మోడ్ బిల్డ్-అప్, స్టెడి-స్టేట్ ఆపరేషన్ విజయవంతమయ్యాయి. ఈ విజయంతో ఇస్రో ఎలాంటి సహాయక స్టార్ట్-అప్ సిస్టమ్ లేకుండా గ్యాస్-జనరేటర్ సైకిల్ క్రయోజెనిక్ ఇంజిన్ బూట్-స్ట్రాప్ మోడ్ స్టార్టింగ్‌ను విజయవంతంగా ప్రదర్శించింది. బహుశా ప్రపంచంలోనే తొలిసారి కావొచ్చు. భవిష్యత్‌లో ఎల్‌వీఎం 3 ఫ్లయిట్ రీస్టార్ట్ సామర్థ్యం, మిషన్ ఫ్లెక్సిబిలిటీని పెంచే దిశగా ఇది మైలురాయని ఇస్రో పేర్కొంది.

# పొదుపు సంఘాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..

## సమావేశంలో మాట్లాడుతున్న ఐ కే పి ఏపీఎం అనీలా.



**కోట నవంబర్ 19 (శ్రీచక్ర):** కోట మండలంలోని ప్రకాశం కాలనీ లో గూడలి 1సంఘబంధం మహిళలు కు ఐ కే పి ఏ పి ఎమ్ అనీలా ఆధ్వర్యంలో గురువారం సమాఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏపీఎం అనీలా మాట్లాడుతూ మహిళల కోసం నిర్వహించిన పొదుపు సంఘాలకు అందజేస్తున్న రుణాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంతేకాకుండా రుణాలను ఎటువంటి బకాయిలు లేకుండా బ్యాంకులో చెల్లించాలని పేర్కొన్నారు.ఈ మేరకు కొత్త రుణాలు పొందాలని సూచించారు.3 రోజులు శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పొదుపు సంఘాలు ద్వారా మహిళలు ఎలా అభివృద్ధి చెందాలో పలు సూచనలు, సలహాలు అందజేశారు. పొదుపులో లబ్ధి పొందుతున్న రుణాలు పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.పొదుపు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకు లో జమ చేసుకోవాలని తెలిపారు.అనంతరం మహిళల ఆరోగ్యం గురించి మాట్లాడుతూ మహిళలు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ కే పి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అనీలా,సీసీ సుబ్రహ్మణ్యం, అకౌంటెంట్ హిమబిందు,వి ఓ ఏ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# విస్తృతంగా కోట లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.



**కోట నవంబర్ 19 (శ్రీ చక్ర):** కోట గాంధీ బొమ్మ సెంటర్ నుండి క్రాస్ రోడ్ వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి,ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ ఆదేశాలతో కోట మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కోట పట్టణంలో ప్రతి దుకాణం దారుల వద్దకు వెళ్లి వారికి క్షుణ్ణంగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని వివరించి వారి మద్దతు ద్వారా సంతకాలు సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జరుగుమల్లి ఉపసర్పంచ్ కస్తూరయ్య యాదవ్,మద్దూరు స్వరూప్,గంపా కోటేశ్వరరావు,వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ కనుపూరు. జగదీష్,ముంతల.ముని కుమార్ యాదవ్,దారా.శ్రావణ్ కుమార్,షేక్ మస్తాన్,పల్లమాల శ్రీనాథ్,ఎంబేటీ శ్రీహర్ష,మద్దూరు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్త ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవాలను అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హొటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హొటళ్లు లభిస్తాయట.


సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!

గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?



### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

# కక్ష రాజకీయాలపైనా కమిషన్!




'సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు' అన్నారు మన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన అంతేవాసులమని చెప్పుకొనే రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో మాత్రం ఆ స్పృహ అడుగంటింది. ప్రస్తుతం రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నవారు మరీ దారుణం. తాము ఏ ప్రాజెక్టు కట్టారో, కనీసం కట్టాలనుకుంటున్నారో కూడా వారు చెప్పలేరు. కానీ, ప్రపంచ మన్ననలందుకున్న కాళేశ్వరంపై మాత్రం కక్ష కట్టారు. తెలంగాణ జలభాండాన్ని ధ్వంసం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కోసం తపస్సు చేసిన అపర భగీరథునిపై అభాండాలు వేయడానికి ఉరుకులాడుతున్నారు. ఆ మేరునగ ధీరుని మీద బురద జల్లడానికి ఎగిరెగిరి ఎల్లెంకల పడుతున్నారు. కాళేశ్వర రూపశిల్పి కీర్తిభానుడి ధగధగలను అరచేతితో అడ్డుకోవాలని ఆరాటపడుతున్నారు. ఎనభై వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ అవాకులూ చవాకులూ పేలినవారు ఇప్పుడు నిగ్గుతేలిన నిజాలపై కమిషన్లు వేస్తూ సాధింపులకు పాల్పడుతున్నారు. వేధింపులకు బరితెగిస్తున్నారు. ఔను నిజమే. కమిషన్ వేయాల్సిందే. వేస్తే గీస్తే బనకచర్ల మీద వేయాలి. తెలంగాణ నీటిని ఎక్కడెక్కడికో ఎగరేసుకుపోవాలనే చంద్రబాబు కుట్రలపై వేయాలి. ఆ బాబు తాబేదారుగా తలలూపుతున్న వారి గుట్టురట్టు చేయాలి. గోదారి గంగను ఓట్ల సేద్యానికి పారించాలనుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎత్తుగడల రంగుతేల్చాలి. సీఎం రేవంత్ రెడ్డి వంటివారు తెలంగాణను మరోసారి జలదోపిడీకి బలిచేసేందుకు ఆడుతున్న నాటకాలను కడిగిపారేయాలంటే ఓ కమిషన్ వేయాల్సిందే. కంట్లో నలుసు పడిందని కనుగుడ్డు పెరికివేస్తామా? ముల్లు దిగిందని కాలునే నరికివేస్తామా? పిల్లర్ కుంగిందని కాళేశ్వరాన్ని పడావుపెట్టి నీటి భరోసాను నీరుగారుస్తున్న నీతిమాలినతనంపై కమిషన్ వేయాలి. కేవలం కేసీఆర్‌పై ప్రతీకారంతో రగిలిపోతూ రాష్ట్ర ప్రయోజనాలకే ముప్పు తెస్తున్న రాజకీయ దిగజారుడుపై కమిషన్ వేయాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రాజెక్టులు మారవు. వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కట్టింది రాజకీయ వికృత క్రీడలో వాటిని పావులుగా వాడుకోవడానికి కాదు. ఈ విజ్ఞత కొరవడటంపై కమిషన్ వేయాలి. కాంగ్రెస్‌లో మహామహులు అంతరించి కమిషన్ 'కన్నప్పలు' మాత్రమే మిగిలారు. రాష్ట్ర మంత్రులే దీనిపై గొంతు విప్పుతున్నారు. ఈ కమీషన్ల రాజ్యంపై ఓ కమిషన్ తప్పకుండా వేయాల్సిందే. గల్లీ నుంచి ఢిల్లీ దాకా చేతులు మారుతున్న సూట్‌కేసుల కమీషన్ కక్కుర్తిని బట్టబయలు చేయాలి. కేసీఆర్ కట్టిన మహా జలనిధికి ఓ చిన్న చిల్లు పడింది. ఆ చిల్లును చిటుక్కున మూసేసి ప్రజలకు నీళ్లు అందిస్తే సరిపోతుంది. కానీ, అలా చేస్తే కేసీఆర్ ప్రాజెక్టు సరైనదే అని ఒప్పుకొన్నట్టవుతుంది. అందుకే ప్రాజెక్టుపై బురద జల్లాలి. దాన్ని ఓ మిషన్‌లా చేపట్టి, నిలబెట్టి, రాష్ట్రానికి అఖండ జలకళను సంతరించిన భగీరథంపై బట్టకాల్చి మీదేయాలి. ఇదీ యావ. ఇందుకు వారు ఎంచుకున్న మార్గం విచారణ కమిషన్. మంచిదే. నిజం వందోసారి చెప్పినా నిజమే. బంగారం మసిగుడ్డలో కట్టినా బంగారమే. రంగు మారదు. హంగు మారదు. ఏ కమిషన్ గీటురాయి మీద గీసి చూసుకున్నా నిగ్గు తేలుతుంది. మరి కాంగ్రెస్ ప్రాజెక్టుల మాటేమిటి? తెలంగాణకు పైసా పనికిరాని, ఏ మాత్రం ప్రయోజనకరంగా ఉండని ఎస్సారెస్పీ వంటి నిరర్థక ప్రాజెక్టులు కట్టిన నిర్వాకం సంగతేమిటి? శ్రీశైలం ఎడమగట్టున నిర్మించిన సపోర్టు డ్యాం ఉపయోగంలోకి రాకుండానే కూలిపోవడంతో వందకోట్లు కృష్ణార్పణం కావడంపై కమిషన్ వేయాలి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శవాలతో సహా చిక్కుకుపోయిన భారీ యంత్రాలను బయటపడేసేందుకు కమిషన్లు వేద్దామా? కమిషన్ల మీద కమిషన్లు వేసి కూపీలు లాగుదామా? పొరుగు నీటి దోపిడీకి సంచులు మోసిన 'జీ హుజూర్–జోహుకుం' తందానాల నిగ్గు తేలుద్దామా?

## ఎరుపు, తెలుపు.. రెండింటిలో
# ఏ రంగు ఉల్లిపాయలను తింటే మంచిది..?



ఉల్లిపాయలు లేకుండా అసలు ఎవరూ వంట చేయరు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటారు. రోజూ చేసే కూరల్లో ఉల్లిపాయలు కచ్చితంగా ఉండాల్సిందే. కొందరు ఉల్లిపాయలను రోజూ పచ్చిగానే తింటుంటారు. మజ్జిగతో రైతా వంటివి చేస్తే పచ్చి ఉల్లిపాయలను కట్ చేసి వేస్తారు. ఇంకా అనేక విధాలుగా ఉల్లిపాయలను ఉపయోగిస్తారు. అయితే మనకు మార్కెట్‌లో రెండు రకాల ఉల్లిపాయలు లభిస్తాయన్న సంగతి తెలిసిందే. ఒకటి ఎర్ర ఉల్లిపాయలు కాగా రెండు తెల్ల ఉల్లిపాయలు. చాలా మంది రెండు రకాల ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే ఆరోగ్యం విషయానికి వస్తే ఏవి ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి..? వేటిని వాడితే మనకు మిక్కిలి ప్రయోజనం కలుగుతుంది..? అని చాలా మందికి సందేహాలు ఉంటాయి. దీనికి పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం

**ఎర్ర ఉల్లిపాయలు..**

ఎర్ర ఉల్లిపాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఉల్లిపాయలకు ఎరుపు రంగు వస్తుంది. ఆంథోసయనిన్స్ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బ్లూబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, ఎరుపు రంగు క్యాబేజీ, ఎరుపు రంగులో ఉండే ఇతర కూరగాయలు, పండ్లలోనూ ఉంటాయి. ఆంథో సయనిన్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుండెను రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఎరుపు రంగు ఉల్లిపాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండెకు ఎక్కువగా మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.


**తెల్ల ఉల్లిపాయలు..**

తెలుపు రంగు ఉల్లిపాయల్లో క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. తెల్ల రంగు ఉల్లిపాయలను తినడం వల్ల ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. అయితే ఈ రెండు ఉల్లిపాయలు వేటికవే ప్రత్యేకమైనవి. నిర్దిష్టంగా ఒకే రకానికి చెందిన ఉల్లిపాయలను తినాలని చెప్పలేమని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే రెండు రకాల ఉల్లిపాయలను తినాల్సిందేనని వారు అంటున్నారు. అందుబాటులో ఉన్న రకాన్ని బట్టి తినవచ్చని వారు సూచిస్తున్నారు.

**వేటిని తినాలి..?**

ఉల్లిపాయలను పచ్చిగా తింటే అనేక పోషకాలను పొందవచ్చు. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఏ రకం ఉల్లిపాయలు అయినా సరే ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ పచ్చిగా తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అనేక రకాల బి విటమిన్లు కూడా ఉల్లిపాయల్లో ఉంటాయి. కనుక ఎరుపు లేదా తెలుపు ఎవరికి ఇష్టం వచ్చిన రంగులో ఉన్న ఉల్లిపాయలను అయినా సరే తినవచ్చు. రెండింటి వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి.

## కాఫీలు, టీలు అతిగా తాగుతున్నారా?..
# ఈ సమస్యలు తప్పవు!



వర్షాకాలం వచ్చేస్తున్నది. చల్లగా చిరుజల్లులు పడుతూ ఉంటే.. వేడివేడిగా కాఫీనో, చాయో తాగాలని మనసు ఉవ్విళ్లూరుతుంటుంది. అప్పటికే ఉదయం సాయంత్రం కాఫీ/టీ తాగే అలవాటు ఎలాగూ ఉంటుంది. ఈ క్రమంలో రోజుకు ఐదారు సార్లయినా ఉష్ణోదకం.. ఉదరంలోకి చేరిపోతుంది. అయితే, ఇలా అతిగా కాఫీలు, టీలు తాగడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. తగిన మోతాదులో తీసుకుంటే.. కాఫీలు, టీలతో శరీరానికి మేలే జరుగుతుంది. కానీ, మోతాదు మించితే మాత్రం.. ఆరోగ్యానికి చేటు తెస్తుంది. రోజుకు రెండుసార్లకు మించి తాగితే.. మధుమేహంతోపాటు ఊబకాయం బారినపడే ప్రమాదం కూడా ఉన్నది. టీ, కాఫీల్లో ఉండే సుక్రోజ్.. కాలేయం, కండరాలు, చిన్నపేగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఇప్పటికే పలు పరిశోధనలు తేల్చాయి కూడా. ఇక రోజుకు ఐదారు కప్పులు లాగిస్తే.. ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందట. కడుపు ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, నిద్ర సమస్యలు, ఆహారం జీర్ణం కాకపోవడం లాంటి సమస్యలూ తలెత్తుతాయట. శరీరానికి అధిక క్యాలరీలు అంది, శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా ఉన్నది. అంతేకాకుండా.. రోజువారీగా శరీరంలోకి వెళ్లే కెఫిన్ స్థాయులు 300 ఎంపీ మించి ఉండకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజన సమయంలో టీ, కాఫీలు తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదట. తిన్న తర్వాత టీ, కాఫీ తాగితే.. ఆహారం త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనె కరిగిపోతుందని చాలామంది భావిస్తారు. కానీ, అది అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. ఇక పరగడుపున టీ, కాఫీలు తాగడం కూడా మంచి అలవాటు కాదు. అల్పాహారం చేసిన తర్వాతే తాగాలని సలహా ఇస్తున్నారు.

# జగమెరిగిన జల విజయం



'మా తండ్రి మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత స్నానం చేయడానికి చూస్తే నీళ్లు లేవు. విద్యుత్తు కోత వల్ల మోటార్ పనిచేయడం లేదు. తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని దానికన్నా మించిన దురదృష్టం ఉంటుందా?' ఈ మాటలు వింటే పాపం దురదృష్ట వంతుడని జాలి కలుగుతుంది. ఇలాంటి పరిస్థితి అనుభవించిందెవరో అనామకుడు, సామాన్యుడు కాదు. స్వయంగా ఇప్పటి మన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి. ఇది ఎవరో పరిఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పల్లెల పరిస్థితి ఇది. గ్రామంలో తమకున్న పలుకుబడితో విద్యుత్తు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎలాగోలా స్నానం చేశానని ఉమ్మడి రాష్ట్రంలో నిండు సభలో టీడీపీ శాసనసభ్యునిగా స్వయంగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ఇది. పాడి పంటల మాట అటుంచి తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయడానికి కూడా నీళ్లు లేని దశ నుంచి దేశంలోనే అత్యధికంగా వరిళ పండించి రికార్డు సృష్టించిన స్థితికి తెలంగాణ ఊరకనే చేరుకోలేదు. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు పరిస్థితి ఎలా ఉండేది. రైతుల ఆత్మహత్యలు, కరువు, విద్యుత్తు సంక్షోభం. పదేండ్లలో తెలంగాణ రూపు రేఖలు ఊరకనే మారిపోలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్‌కు తెలంగాణలో బీడు భూములు కనిపించలేదు. కనీసం మంచినీళ్లు ఇవ్వాలనే జాలి కలుగలేదు. నల్లగొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, కలెక్టర్ 1993-94 ప్రాంతంలో హైదరాబాద్‌కు కారు పంపి మరీ రోజూ మంచినీళ్లు తెప్పించుకునేవారు. నల్లగొండ నీళ్లు తాగితే ఫ్లోరోసిస్ బారిన పడతామనే భయంతో. ఆ మధ్య ఒక మహిళ 'పెండ్లయినా పిల్లలను కనేవాళ్లం కాదు, పిల్లలు పుడితే ఫ్లోరోసిస్ బారిన పడతారనే భయం వల్ల' అని టీవీలో చెప్తుంటే విన్నవాళ్లకు ఒళ్లు జలదరించింది. సమస్య ఎంత తీవ్రంగా ఉండేదో అర్థమైంది. అలాంటి గ్రామాలకు తెలంగాణ ఏర్పడిన తర్వాత సురక్షితమైన మంచి నీళ్లు ఊరకనే రాలేదు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ బడా నాయకులు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు పొందడంలో విజయం సాధించారు కానీ, ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లు ఇవ్వలేక పోయారు. కాంగ్రెస్ చేయలేని పనిని కేసీఆర్ పదేండ్ల పాలన చేసి చూపించింది. గెలుపు కూటములకు కులం, మతం వంటి అనేక అంశాలు పనిచేస్తాయి. కళకళలాడుతున్న చెరువులు, ప్రాజెక్టులు, కోట్ల రూపాయలు పలుకుతున్న తెలంగాణ భూములు, మూడు లక్షలు దాటిన తలసరి ఆదాయం తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడి జైలుపాలైన తర్వాత రేవంత్ రెడ్డి కక్షగట్టి కమిషన్ వేయడం మినహా తెలంగాణకు మేలు చేయాలని కాదు. కాళేశ్వరంపై తొలుత కమిషన్ వేస్తే- కమిషన్ ఏ ఉద్దేశంతో, ఎందుకు వేశారో తెలుసు కాబట్టి విచారణ జరపకముందే కమిషన్ మీడియా సమావేశంలో తన అభిప్రాయాన్ని ప్రకటించి నవ్వులపాలైంది. ఈ కమిషన్ ముందే ఒక నిర్ణయానికి వచ్చిందని, తమకు ఈ కమిషన్‌పై నమ్మకం లేదని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది. చివరికి కోర్టు సైతం ఈ అభిప్రాయాన్ని అంగీకరించడంతో ప్రభుత్వం పరువూ పోయింది. ఉద్దేశం తెలిసింది. దానితో తిరిగి రిటైర్డ్ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్ వేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగంపై ఒక కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. మంచి ఉద్దేశంతో పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారు. కానీ, ఈ చట్టం పుణ్యమాని అధికారులు పనులు చేసేందుకే భయపడుతున్నారు. పనిచేస్తేనే కదా? సమాచారం ఇవ్వాలి, పనే చేయకపోతే సమాచారం ఇవ్వాల్సిన అవసరమే ఉండదు కదా అని అధికారులు భావించడాన్ని గమనించినట్టు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాజెక్టులు కడితేనే కదా? విచారణలు. కాంగ్రెస్ తరహాలో అసలు ప్రాజెక్టులు కట్టకపోతే ఏ విచారణ ఉండదు. గోదావరి జిల్లాల్లో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాలు అనేక గ్రామాల్లో కనిపిస్తాయి. గోదావరి పుష్కరాల్లో చాలామంది ఆయనకు పిండ ప్రదానం కూడా చేస్తారు. విదేశీయుడు, క్రైస్తవుడు అయినా కాటన్‌కు బ్రాహ్మణులు సైతం ఇప్పటికీ అర్ఘ్య ప్రదానం చేస్తారు. గోదావరిపై ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి గోదావరి జిల్లాలను సస్యశామలం చేశారని కాటన్‌ను ఇప్పటికీ గౌరవిస్తారు. రెండు వందల ఏండ్ల కిందట కాటన్ చేసిన మంచిని ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటారు. అయితే ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆర్థర్ కాటన్ సైతం అవినీతి ఆరోపణలు ఎదుర్కోక తప్పలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ఖర్చుచేశారని, అవకతవకలు జరిగాయని 1857లో బ్రిటిష్ పార్లమెంట్‌లో ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై విచారణ జరిగింది.

రెండు వందల ఏండ్ల తర్వాత కూడా ప్రజలు కాటన్‌ను దేవుడిలా కొలుస్తున్నారు. కానీ, ఎవరు ఆరోపణలు చేశారు? ఏం ఆరోపణలు, ఎవరు విచారించారు? విచారణలో ఏం తేల్చారనేది ఎవరూ గుర్తుపెట్టుకోరు, పట్టించుకోరు. ఇప్పుడు రేవంత్ సర్కార్ సైతం తెలంగాణకు ఏమీ చేయలేక విచారణ కమిషన్‌ల పేరుతో అవినీతి బురద అంటించాలని ప్రయత్నిస్తున్నది. తప్పులు వెతకాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకుంటే ఇందిరమ్మ ఇండ్లు కాదు కదా? కనీసం మరుగుదొడ్డి (మరుగు దొడ్లు కాదు. మరుగు దొడ్డి మాత్రమే) కూడా నిర్మించలేరు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది మరణిస్తే కనీసం శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది. టన్నెల్ నుంచి శవాలను తీసే సామర్థ్యం లేని ప్రభుత్వం కాళేశ్వరం లాంటి బాహుబలి ప్రాజెక్టను నిర్మిస్తుందా? నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్ట్‌గా చాలామంది నాయకులను దగ్గరినుంచి చూసే అవకాశం లభించింది. తెలంగాణలోని ప్రతి పల్లె గురించి అవగాహన ఉన్న ఏకైక నాయకుడు కేసీఆర్. వారిలో ఇతరులకు నచ్చని గుణాలుండవచ్చు కానీ, తెలంగాణ గురించి అవగాహనలో మరే నాయకుడు దరిదాపుల్లోకి రారు. స్వయంగా చూసి చెప్తున్న మాట. కేసీఆర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

దానికన్నా ముందే తన ఛాంబర్‌లో కొద్దిమంది జర్నలిస్ట్‌లకు మొత్తం తెలంగాణ స్వరూపాన్ని స్క్రీన్‌పై చూపించి వివరించారు. శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి అమర్‌తో పాటు ఆ రోజు నేనూ ఉన్నాను. గంధమల్ల ప్రాజెక్టు గురించి కేసీఆర్ చెప్తుంటే అమర్ ఏదో డౌట్ అడిగారు. తుర్కపల్లితో పాటు చుట్టుపక్కల ఏయే గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు లభిస్తుందో కేసీఆర్ గ్రామాల పేర్లతో చెప్తుంటే ఆశ్చర్యం వేసింది. ఆ గ్రామాల పేర్లు నేను చిన్నప్పుడు విన్నవి. తుర్కపల్లి నేను పుట్టిన ఊరు. పుట్టిన తర్వాత హైదరాబాద్‌కు రావడం వల్ల గ్రామం గురించి తెలియదు కానీ, మా నాన్న నోటి నుంచి ఆ గ్రామాల పేర్లు ఎన్నోసార్లు విన్నాను. అది మా ఊరు అని చెప్పాలనిపించినా, ఊరు గురించి ఏమైనా అడిగితే తెలియదంటే బాగోదని మౌనంగా ఉన్నాను. మరోసారి తెలంగాణ వచ్చిన కొత్తలో నిజామాబాద్‌లో ఒక ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత కేసీఆర్‌తో పాటు హెలికాప్టర్‌లో వస్తుంటే ఒక చోట పచ్చని పొలాలు కనిపించాయి. 'ఇది ఏ ఊరు సార్ పచ్చగా ఉంది. హైదరాబాద్ నుంచి నల్లగొండ వరకు వంద కిలో మీటర్ల వరకు భూములు పడావుపడి ఉంటాయి' అని అడిగితే పచ్చగా ఉన్న ఆ గ్రామాల పేర్లు అప్పటికప్పుడు హెలికాప్టర్‌లోనే చెప్పారు. తెలంగాణ అణువణువు గురించి ఇంతగా అవగాహన ఉన్న మరో నాయకుడు తెలంగాణలో కనిపించరు. గ్రామ రాజకీయాలు మొదలుకొని శాసనసభ్యులు, మంత్రి, పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రిగా చేసిన అనుభవం ఉన్నా తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ వెంటనే పదవి చేపట్టలేదు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో రోజుల తరబడి సమావేశమై ఒక విద్యార్థిగా వారి వారి శాఖల గురించి అడిగి తెలుసుకున్నారు. నేను సీఎంను అధికారులతో శిక్షణ తీసుకోవడం ఏమిటనే అహానికి పోలేదు.

అదే రేవంత్ విషయానికి వస్తే మంత్రిగా పనిచేసిన అనుభవం లేదు. వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకొనే ఆసక్తి లేదు. రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా? నేను రియల్ ఎస్టేట్ నుంచి వచ్చినవాడిని అని సీఎం పదవి చేపట్టిన కొత్తలో రేవంత్‌రెడ్డి చెప్పిన మాట. మిగిలిన విషయాలెలా ఉన్నా తనకు అనుభవం ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్నైనా బాగు చేశాడా? అంటే అదీ లేదు. రియల్ ఎస్టేట్ రంగాన్ని నిండా ముంచేశారు. తమిళనాడులో పార్టీల మధ్య రాజకీయాలు తీవ్రంగా ఉంటాయి. జయలలిత చీరను నిండు సభలో లాగారు. వయో వృద్ధుడు అని కూడా చూడకుండా కరుణానిధిని అర్ధరాత్రి అరెస్టు చేశారు. ప్రతీకార రాజకీయాలకు తమిళనాడు పెట్టింది పేరు. అయితే, రాష్ట్ర ప్రయోజనాల విషయానికి వస్తే అన్ని పార్టీలు ఏకమవుతాయి. తెలంగాణకు అదేం దురదృష్టమో రాష్ట్రానికి మేలు చేసే విషయంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు చేతులు కలపడం లేదు. కానీ, రాజకీయ కక్ష సాధింపుల కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతులు కలిపి పనిచేస్తున్నాయి. 'కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయింది' అని ఎన్నికల ముందు ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రాజెక్టు మొత్తం కూలిపోతే బాగుండు అని కోరుకుంటుంది. కానీ, తెలంగాణకు మేలుచేసే ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేద్దామనే సోయి లేదు. విచారణ పేరుతో బురద జల్లాలనేది కాంగ్రెస్ ఎత్తుగడ. కానీ, పదేండ్ల కిందట తెలంగాణ ఎలా ఉండేది? తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ రంగంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రజల్లో చర్చ జరిగేందుకు ఈ విచారణ–నోటీసులు ఉపయోగ పడుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను విచారణ పేరుతో వేధించవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందేమో కానీ కరువు కాటకాలతో విలవిలలాడిన తెలంగాణ సస్యశామలంగా ఎలా మారిందనే చర్చ జరగడానికి ఈ విచారణ దోహదం చేస్తున్నది.జగమెరిగిన జల విజయం 'మా తండ్రి మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత స్నానం చేయడానికి చూస్తే నీళ్లు లేవు. విద్యుత్తు కోత వల్ల మోటార్ పనిచేయడం లేదు. తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని దానికన్నా మించిన దురదృష్టం ఉంటుందా?' ఈ మాటలు వింటే పాపం దురదృష్ట వంతుడని జాలి కలుగుతుంది.

# ఏదీ.. రాజీవ్ యువ వికాసం?




'ఇగురం గల్ల పనోడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలిపోయిందట..' రేవంత్ సర్కార్ పని గూడ అచ్చం గట్లనే ఉన్నది. 'మంచి తరుణం మించిన దొరకదు. ఇదే మహదవకాశం. దరఖాస్తు చేసుకోండి. డబ్బులు తీసుకోండి' అన్నట్టుగా బాకాలూది మరీ ప్రచారంచేసిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయింది. యువ వికాసందరఖాస్తులను హోల్డ్‌లో పెట్టాలని రేవంత్ సర్కార్ కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేయడమే అందుకు తాజా ఉదాహరణ. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం యూనిట్లను పొందినవారు వాటిని తిరిగి అమ్ముకునే అవకాశం ఉన్నదని, అసలు సిసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఈ యూనిట్లపై పునరాలోచన చేయాలని ప్రభుత్వం సూచించింది. రాజీవ్ యువ వికాసం అమలుపై మళ్లీ విధివిధానాలను రూపొందిస్తామని, అప్పటివరకు ఎవరికీ ఎలాంటి యూనిట్లు కేటాయించవద్దని పేర్కొన్నది. అంటే 'మేం పథకాన్ని అమలు చేయడానికి సిద్ధంగానే ఉన్నాం కానీ, తెలంగాణ ప్రజలే దొంగలు' అన్నట్టుంది ఈ పార్టీ వైఖరి. కానీ, వాస్తవానికి అసలు విషయం ఏమంటే రేవంత్ వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది. ఆదాయం పడిపోయింది. పథకం అమలుకు పైసల్లేవు. కనీసం దాన్ని ప్రారంభించే పరిస్థితి కూడా లేదు. అందుకే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను.. కాదు కాదు, యువతను దొంగల కింద లెక్కగట్టింది. సాధారణంగా ఏ పథకం రూపొందించినా.. ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఆ పథకాన్ని ప్రారంభిస్తున్నారు? అనర్హులు పథకాన్ని దుర్వినియోగం చేయకుండా ఎలాంటి నిబంధనలు పెట్టాలి? పథక అమలుకు నిధుల సమీకరణ ఎట్లా?.. ఇవన్నీ ఆలోచించుకున్న తర్వాతనే పథకాన్ని ప్రకటిస్తారు. కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. సోనియా గాంధీ కుటుంబానికి తాను వీర విధేయుడినని ప్రకటించుకునేందుకు 'రాజీవ్ యువ వికాసం' పేరుతో ముందుగా అట్టహాసంగా ఆ పథకాన్ని ప్రకటించేశారు. రూ.50,000, రూ.1,00,000, రూ.3,00,000, రూ.4,00,000.. ఇలా 4 స్లాబ్‌లు పెట్టి ఎంత మంది దరఖాస్తు పెట్టుకుంటే అంతమందికి పథక ఫలాలు అందుతాయని మం త్రులు గొప్పగా చెప్పారు. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 నుంచే లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తామని సర్కార్ గప్పాలు కొట్టింది. తీరా అమలుకు వచ్చేసరికి, అర్జీదారులు పెట్టుకున్న దరఖాస్తులను చూసే రేవంత్ సర్కారు బెంబేలెత్తిపోయింది. 16.23 లక్షల మంది యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరైంది. మొదట రూ.50 వేల లోపు యూనిట్ల వాళ్లకే చెక్కులు అందజేస్తామని ఓ మంత్రి ప్రకటించారు. ఆ ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తడంతో లేదు, లేదు.. జూన్ 2న పథకాన్ని ప్రారంభించి అక్టోబర్ కల్లా విడుతల వారీగా చెక్కులిస్తామని మరో మంత్రి ఆయన ప్రకటనను కప్పిపుచ్చారు. గత జూన్ 2 నాటికి చెక్కులు అందించాల్సిన లబ్ధిదారుల జాబితా కూడా సిద్ధమైంది. ఎల్లుండి పథకం ప్రారంభం అనగా.. ఎమ్మెల్యేల సిఫారసులతో అనర్హులు కూడా లబ్ధిదారుల జా బితాలో చేరినట్టు ప్రభుత్వానికి తెలిసిందట. దీంతో వెనక్కి తగ్గింది. 'ఈ పథకం అమలు విధానంపై పునరాలోచన చేస్తాం' అని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగును పడేసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే చెప్పింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించిన కాంగ్రెస్, తాను అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత ప్రకటనలను ప్రజలు, నిరుద్యోగులు గమనిస్తూనే ఉన్నారు. ఎంతో ఆర్భాటంతో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. ఉద్యోగాల కల్పన అటుంచితే కనీసం స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు తీసుకుందామన్నా యువతను మోసగాళ్లుగా చిత్రించి కాంగ్రెస్ ఆ పథకాన్ని కూడా ఆపేయడం ఆక్షేపణీయం. ఎంతో తెలివితో ఆలోచించే తెలంగాణ యువత ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నాటకాలను గుర్తించాలి. 'ఒడ్డెక్కే దాన్క ఓడ మల్లన్న ఒడ్డు దాటినాక బోడ మల్లన్న' అనే రీతిలో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సరైన సమయంలో, సరైన రీతిలో బుద్ధి చెప్పాలి.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్: అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. (%ఎవస్త్రమ్ఘఎశ్రీవ స్త్రత్ఘుట్అఅస్త్ర ˉవఎష్ట్రఅశ్రీశ్రీశ్రీస్త్రం%) అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది. కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు. ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు. మరోవైపు విభిన్న వ్యవసాయ



వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు



# 30 ప్లస్ తమన్నాతో షష్టిపూర్తి హీరో వేషాలేమిటో

ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.



కథానాయికలు తమకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో రొమాన్స్ చేయడం చూస్తున్నదే. స్టార్ల మధ్య వయసు వ్యత్యాసం అన్నివేళలా చర్చనీయాంశంగా మారింది. వయసు మీరిన వృద్ధులతో చాలా చిన్న వయసు నటీమణులతో జత కడుతున్నారు. దీని కారణంగా మహిళలను కేవలం కోరికలు తీర్చుకునే వస్తువులుగా మారుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాల నుంచి సల్మాన్ , అక్షయ్ కుమార్ వరకూ తమకంటే చిన్న వయసులో ఉన్న హీరోయిన్లతో నటించారు. ఇక మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా 33 వయసులో 72 ఏళ్ల రజనీకాంత్ సరసన నటించారు. దాదాపు తనకంటే డబుల్ వయసుకు మించి ఉన్న హీరో సరసన తమన్నా నటించింది. జైలర్ లో రజనీతో కనిపించింది. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూశాక ఇద్దరి మధ్యా వయసు అంతరం గురించి చాలా గుసగుసలు మొదలయ్యాయి. సల్మాన్ భాయ్ వయసు 60.. తమన్నా వయసు 34. ఇంచుమించు సగం వయసు తేడా ఉంది. దబాంగ్ టూర్ లో తనకంటే వయసులో చాలా చిన్నవాళ్లు అయిన కథానాయికలతో సల్మాన్ భాయ్ స్టెప్పులేస్తున్నాడు. ఇది చూసి షష్టి పూర్తిలో ఈ వేషాలేమిటో! అంటూ సల్మాన్ భాయ్ ని నిలదీస్తున్నారు. సల్మాన్ వయసు అయిపోయింది.. అతడి డ్యాన్సుల్లో గ్రేస్ కనిపించడం లేదని కూడా కొందరు విమర్శిస్తున్నారు. రాజా సాబ్ జాతర నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందట! అయితే సల్మాన్ ఖాన్ 60వయసులో ఇప్పటికీ నటుడిగా బిజీగా ఉన్నాడు. మరోవైపు వ్యక్తిగతంగా అతడు ఇంకా బ్యాచిలర్ గానే ఉన్నాడు. తన సహచరుడు అమీర్ ఖాన్ షష్టిపూర్తి వయసులో తనకు తోడు కావాలంటూ మూడో భార్యను తెచ్చుకున్నాడు. అతడితో పోలిస్తే సల్మాన్ భాయ్ ఇలాంటి తప్పు చేయడం లేదు. పెళ్లెప్పుడు? అని ప్రశ్నిస్తే, ఈ వయసులో నాకు పెళ్లేమిటి? అంటూ సల్మాన్ నిజాయితీగా దాట వేస్తున్నాడు. అయితే సల్మాన్ ఖాన్ యుక్త వయసులో ఎప్పుడు పెళ్లాడాలనుకున్నా తన ప్రేయసితో ఏదో ఒక సమస్యను ఎదుర్కొన్నాడు. తాంబూలం వరకూ వెళ్లినా రెండు సంబంధాలు ఆగిపోయిన విషయం తెలిసినదే.

## సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్!

### జబర్దస్ట్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు.

కొన్ని ప్రాజెక్ట్‌లు అనుకున్న విధంగా ముందుకు సాగవు. దానికి కారణం డైరెక్టర్‌కు, హీరోకు లేదా దర్శకుడికి, నిర్మాతకు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ రావడం వంటి కారణాలతో ఆగిపోతుంటాయి. కొన్ని సినిమాలు అవన్నింటినీ దాటుకుని బయటికి వస్తే మరికొన్ని అక్కడితో ఆగిపోతుంటాయి. ఇలాంటి పరిస్థితే సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గోట్ సినిమాకు ఎదురైంది. జబర్దస్ట్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు. గాలోడు సినిమా హిట్ కావడం, ప్రొడ్యూసర్‌కు లాభాలు తెచ్చి పెట్టడంతో సుడిగాలి సుధీర్‌కు హీరోగా మంచి డిమాండ్ ఏర్పడింది. ఆ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకుని చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కం వేణుగోపాల్ గోట్ సినిమాకు శ్రీకారం చుట్టారు. సుడిగాలి సుధీర్ హీరో, తమిళ నటి దివ్యభారతి హీరోయిన్. %యాశ్రీంశీ =ముు% – రాజా సాబ్ జాతర నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందట! నరేష్ కుప్పిలి దర్శకుడిగా సినిమా షూటింగ్ మొదలైంది. సాఫీగా సాగుతూ ఎండింగ్‌కు వచ్చే సమయానికి ముందే నిర్మాతలకు దర్శకుడికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయట. దీంతో దర్శకుడు నరేష్ కుప్పిలి ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడట. ఆ తరువాత నిర్మాతలే సినిమాని పూర్తి చేసి నవంబర్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన ప్రమోషన్స్‌ని కూడా తాజాగా మొదలు పెట్టారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? అయితే ఈ ప్రమోషనల్ కంటెంట్‌పై దర్శకుడు నరేష్ కుప్పిలి సోషల్ మీడియా వేదికగా విమర్శలకు దిగడం, అందులో హీరోయిన్ దివ్యభారతిని చిలక అంటూ అవహేళనగా మాట్లాడం ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై హీరోయిన్ దివ్యభారతి తాజాగా సోషల్ మీడియా వేదిగా స్పందిస్తూ డైరెక్టర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. సెట్‌లో దర్శకుడు తనతో ఎలా బిహేవ్ చేశాడో ఈ సందర్భంగా వివరిస్తూ దివ్యభారతి ఫైర్ అయింది. మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...! స్త్రీలని చిలకా లేదా మరేదైనా పదంతో పిలవడం అనేది హానికాని జోక్ కాదు. ఇలాంటి వ్యవహారశైలి స్త్రీపై లోతుగా పాతుకుపోయిన ద్వేషాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ డైరెక్టర్ ఇలా ప్రవర్తించడం ఇదే మొదటి సారి కాదు. సెట్‌లో కూడా ఇదే తరహాలో వ్యవహరించాడు. పదే పదే స్త్రీలను అవమానిస్తూ తాను నమ్మిన కళకే ద్రోహం చేశాడు. ఇలాంటి మాటలు వింటూ హీరో మౌనంగా ఉండటం నాకు తీవ్ర నిరాశను కలిగించింది. ఇకపై స్త్రీలని గౌరవించని ప్రదేశాన్ని కానీ, పనిని కానీ తాను ఎంచుకోనని, అలాంటి వాటికి దూరంగా ఉంటానని ఒక మహిళగా, ఒక కళాకారిణిగా ప్రమాణం చేస్తున్నాను%–% అంటూ హీరోయిన్ దివ్యభారతి సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సుడిగాలి సుధీర్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

## రాజా సాబ్ జాతర నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందట!

### కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు.



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వస్తోన్న సినిమా ది రాజా సాబ్. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. మొత్తానికి వచ్చే ఏడాది జనవరి 9న సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. సంక్రాంతికి పలు సినిమాలు రిలీజ్ కానుండగా ఆ సినిమాలన్నీ ఆల్రెడీ ప్రమోషన్స్ ను మొదలుపెట్టాయి. రాజా సాబ్ లో 5 సాంగ్స్ కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు. ఎప్పటికప్పుడు ఫస్ట్ సింగిల్ ఇదిగో అదుగో అంటున్నారు తప్పించి పాటలను మాత్రం వదలడం లేదు. సాంగ్స్ రెడీ అంటున్నారు కానీ ఎందుకో మేకర్స్ వాటిని రిలీజ్ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. రాజా సాబ్ సినిమాలో మొత్తం ఐదు సాంగ్స్ ఉండగా, వాటిలో రెండు సాంగ్స్ ను లిరికల్ వీడియోలతో సహా రెడీ చేశారట. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! నెలాఖరు లోపు ఫస్ట్ సింగిల్ ఈ రెండింటిలో అన్ని వర్గాల ఆడియన్స్ ను ఏ సాంగ్ అయితే ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని భావిస్తారో దాన్ని ముందుగా రిలీజ్ చేయాలని, ఈ నెలాఖరు లోపే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారని కొందరంటుంటే సినిమా ఆల్బమ్ మొత్తాన్ని రెడీ చేసి, ఒకేసారి జ్యూక్ బాక్స్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నరని మరికొందరు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలోని ఓ సాంగ్ గురించి ఇప్పుడందరూ తెగ మాట్లాడుకుంటున్నారు. తమన్ సంగీతంలో వస్తున్న రాజా సాబ్ లో ఓ జాతర సాంగ్ ఉందని, ఆ సాంగ్ వెండితెరపై నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని, రీసెంట్ టైమ్స్ లో ఈ రేంజ్ జాతర సాంగ్ రాలేదని మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని, స్క్రీన్ పై జాతర సాంగ్ అదిరిపోయే రేంజ్ లో ఉందని అంటున్నారు. రాజా సాబ్ సాంగ్స్ విషయంలో మేకర్స్ ఊరిస్తున్నారు తప్పించి వాటిని మాత్రం వదలకపోవడం ఫ్యాన్స్ ను నిరాశకు గురిచేస్తోంది.



## మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...!



మారుతున్న టెక్నాలజీతో పాటు మోసాలు, నేరాలు సైతం మారుతూ వస్తున్నాయి. నేరగాళ్లు, మోసగాళ్లు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అంది వచ్చిన టెక్నాలజీని ఉపయోగించుకుని మోసాలకు పాల్పడటం అనేది ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఈ మధ్య కాలంలో సైబర్ క్రైమ్ ఏ స్థాయిలో జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డిజిటల్ అరెస్ట్, ఆన్ లైన్ మోసాలు ఇలా చాలానే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా సెలబ్రిటీల పేర్లు చెప్పి మోసాలకు పాల్పడటం జరుగుతోంది. హీరోయిన్స్ ఫేస్ తో వాట్సప్ క్రియేట్ చేసి, కొందరిని సంప్రదించి వారి నుంచి డబ్బు లాగడం వంటివి చేస్తున్నారు. హీరోయిన్స్ ఫేస్ తో ఉంటే వెంటనే జనాలు కనెక్ట్ అవుతారు అనేది వారి అభిప్రాయం కావచ్చు అందుకే మోసగాళ్లు హీరోయిన్స్ ఫోటోలను డీపీలుగా పెట్టి చాటింగ్ చేయడం మొదలు పెట్టి, మెల్లగా మోసాలకు పాల్పడుతున్నారు. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! అదితి రావు హైదరి పేరుతో వాట్సప్... కొన్ని రోజుల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ లో తన పేరుతో మోసగాళ్లు వాట్సప్ క్రియేట్ చేసి చాటింగ్ చేస్తున్నారు, డబ్బులు వసూళ్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫోటో షూట్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారి నుంచి జాగ్రత్తగా ఉండండి. నా పేరుతో ఉన్న ఈ అకౌంట్ ను నమ్మవద్దు. అసలు ఆ వాట్సప్ నెంబర్ నాది కాదు. ఇంకా మరెవ్వరైనా ఇలా తన పేరుతో అకౌంట్ క్రియేట్ చేసి, తెలియని నెంబర్ నుంచి మెసేజ్ చేస్తే తప్పకుండా జాగ్రత్తగా ఉండండి అంటూ తన ఫాలోవర్స్ తో పాటు అందరికీ సూచించింది. అదితి రావు హైదరి పేరుతో వాట్సప్ క్రియేట్ చేయడం మాత్రమే కాకుండా డీపీగానూ ఆమె ఫోటోను పెట్టడంతో చాలా మంది అప్పటికే మోసపోయినట్టు తెలుస్తోంది. అయితే ఎక్కడ కూడా ఫిర్యాదు నమోదు కాలేదని సమాచారం. రాజా సాబ్ జాతర నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందట! శ్రియా సరన్ పేరుతో వాట్సప్... అదితి రావు హైదరి పేరుతో ఎలా అయితే వాట్సప్ అకౌంట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారో అలాగే ఇప్పుడు సీనియర్ హీరోయిన్ శ్రియ సరన్ పేరుతోనూ వాట్సప్ క్రియేట్ చేసి ఫోటో షూట్స్ పేరుతో కొందరిని సంప్రదించడం జరిగిందట. ఫోటో షూట్స్ కోసం సంప్రదించినట్లు సంప్రదించి మెల్లగా డబ్బులు గుంజే ప్లాన్ చేశారు అనేది టాక్. శ్రియ సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరుతో ఉన్న వాట్సప్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీరిద్దరు చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. అదే విధంగా మరికొందరు హీరోయిన్స్ పేర్లతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. దాంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఇండస్ట్రీ వర్గాల వారు, పోలీస్ వర్గాల వారు ముందస్తుగా జనాలను హెచ్చరిస్తున్నారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? సైబర్ క్రైమ్ జాగ్రత్త... సెలబ్రిటీల పేరు పెట్టుకుని మోసాలకు పాల్పడటం కొత్తేం కాదు. కానీ ఇప్పుడు కొత్తగా ఇలా వాట్సప్ ద్వారా మోసాలకు పాల్పడటం అనేది కొత్తగా ఉందని, అందుకే జనాలు వెంటనే మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అనేది పోలీసు వర్గాల మాట. ఆన్ లైన్ ద్వారా ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే స్పందించకుండా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. పెరిగి పోతున్న సైబర్ క్రైమ్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉంటారు. కనుక ఏదో సైబర్ క్రైమ్, ఎక్కడో జరిగింది అని కాకుండా ప్రతి విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ ఎన్ని విధాలుగా జరుగుతుంది, ఎన్ని రకాలుగా ఈ క్రైమ్ లు జరుగుతున్నాయి అనే విషయాలు తెలుసుకోవడం ద్వారా, మోసగాళ్ల బుట్టలో మీరు పడకుండా ఉంటారు.

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co